అడవి కుక్కల దాడిలో దుప్పి మృతి

దుప్పి కళేబరం

కోటపల్లి, జనవరి 25 : మండలం నాగంపేట గ్రామం అటవీ ప్రాంతంలో అడవి కుక్కలు దాడి చేయడంతో దుప్పి మరణించింది. దుప్పిని అడవి కుక్కలు వెంబడించడంతో నాగంపేట గ్రామ సమీపంలోకి వచ్చింది. అప్పటికే దుప్పికి గాయాలయ్యాయి. వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించగా, చికిత్స నిమిత్తం దుప్పిని పశువైద్యశాలకు తీసుకు రాగా అప్పటికే మృతి చెందింది. పశువైద్యాధికారి పవన్ కుమార్, సిబ్బంది లాయక్ అలీ దుప్పికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం దుప్పి కళేబరాన్ని పూడ్చిపెట్టారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, PASARTI RAMESH, S/O BUCHAIAH (Old name) R/o. H.No. 3-111/1, Laxmikanthapur, Mdl: Dandepalli, Dist: Mancherial. have Changed my Surname as PASARTHI RAMESH S/o BUCHAIAH (New Name).
NTK-317336

SALE DEED DOCUMENTS LOST

I MOHD ABDUL AHAD S/o. ABDUL QUADER, Age:59 years, Occ: Government Servant, R/o. H.No.6-47 Nal Sab Galli, Mudhole, R/M. Mudhole, Dist: Nirmal,That, on 29.12.2023 I was travelling on my bike from my house to my BSNL office with my bag in which my original sale deed bearing Doc. No. 1027/2004 was kept missed in the middle way If found please inform the following number.
Cell: 8985805112

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, తిప్పర్తి: 91827 77679
నల్గొండ: 91827 77671, 91827 77677

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఓటరు దినోత్సవంలో అధికారులు, ప్రజాప్రతినిధులు
- జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కుపై అవగాహన ర్యాలీలు

లక్షెట్టిపేట : ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉద్యోగులు

చెన్నూర్ : ప్రతిజ్ఞ చేస్తున్న రిటర్నింగ్ అధికారి దత్తు, అధికారులు, విద్యార్థులు

లక్షెట్టిపేట, జనవరి 25: ఓటు అనేది మనకు రాజ్యాంగం కల్పించిన ప్రథమ హక్కు అని మంచిర్యాల ఆర్డీవో రాములు అన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా లక్షెట్టిపేటలో ఏర్పాటు చేసిన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీలు తీసి ప్రతిజ్ఞ చేశారు. మోడల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, హాజీపూర్ ఎమ్మార్వో సతీశ్‌కుమార్, దండేపల్లి తహసీల్దార్ సంధ్య, వివిధ పాఠశాలల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లి, జనవరి 25: ఓటు హక్కు వజ్రాయుధమని ఆర్డీవో హరికృష్ణ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో పట్టణంలో అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ బిట్ల సుధాకర్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, విద్యార్థులు, రెవన్యూ, మున్సిపల్ సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ అకాడమిక్ కో ఆర్డినేటర్ పీ శ్రీలత, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు, కాంపల్లి శంకర్, రేష్మా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూర్, జనవరి 25: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడం దత్తు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు, యువకులు, విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్‌లో మానవహారాన్ని చేపట్టి ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ హమీద్, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్, జనవరి 25: మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, సిబ్బంది ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు మున్సిపల్ మేనేజర్ విజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్‌రాథోడ్, జేఏవో అనితాదేవి, మెప్మా సిబ్బందిపాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, జనవరి 25 : లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను పట్టణంలోని సాయికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బాలాజీ, ప్రోగ్రాం చైర్ పర్సన్ మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం నౌసీన్ ఫాతిమా, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, సాంబయ్య, కృష్ణమూర్తి, శోభారాణి, హేమలత, నిర్మల, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్, జనవరి 25 : సబ్బెపల్లి ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులతో బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారాన్ని నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీశ్‌కుమార్, ఎంపీడీవో అబ్దుల్ హై, నాయబ్ తహసీల్దార్ హరిత, ఆర్ఐలు మంగ, ప్రభు, విద్యార్థులు తదితరులున్నారు.

బెల్లంపల్లి : కాంటా చౌరస్తా వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో హరికృష్ణ

దండేపల్లి, జనవరి 25 : దండేపల్లిలో ర్యాలీ తీశారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో ఓటు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో మల్లేశ్, సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, హెచ్ఎం శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాండూర్, జనవరి 25 : ఓటు హక్కు ఎంతో విలువైందని తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో వాసాల ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ తీసి, ప్రతిజ్ఞ చేశారు. అన్ని గ్రామాల్లో , అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు.

జన్నారం, జనవరి 25 : మండలంలో అన్ని గ్రామాల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు, తహసీల్దార్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నడిమెట్ల విజయ్‌కుమార్, సందేశ్, మోహన్, ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జైపూర్ , జనవరి 25: టేకుమట్లలో నిర్వహించిన కార్యక్రమంలో జైపూర్ ఎంపీవో అనిల్, సర్పంచ్ గోనె సుమలత, ఉప సర్పంచ్ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రావణి తదితరులున్నారు.

కన్నెపల్లి, జనవరి 25 : కన్నెపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఓటరు అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకిషన్, డిప్యూటీ తహసీల్దార్ గోవర్ధన్, ఆర్ఐ కిషన్‌రావు, పంచాయతీ కార్యదర్శి అభిలాష్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేమనపల్లి, జనవరి 25 : వేమనపల్లి మండల కేంద్రంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో శ్రీపతి బాపురావు, డిప్యూటీ తహసీల్దార్ గోవింద్‌నాయక్, ఆర్ఐ లక్ష్మణ్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ఈసీ మధుకర్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రేమ్‌రాజ్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్, జనవరి 25: ఎర్రగుంటపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మడక స్వప్న, పంచాయతీ కార్యదర్శి కిరణ్, అంగన్‌వాడీ టీచర్ సంగెం పద్మ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

భీమారం, జనవరి 25 : మండల కేంద్రంలో జడ్పీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ బత్తుల విశ్వంబర్, సర్పంచ్ గద్దెరాంరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సతీశ్ రెడ్డి, జడ్పీ పాఠశాల హెచ్ఎం విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి, జనవరి 25 : మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలో ఓటరు ప్రతిజ్ఞ చేశారు. లింగన్నపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీవో అక్తర్ మొహియొద్దీన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దాగమ రాజు, పంచాయతీ కార్యదర్శి సద్దనపు శిల్పాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్, జనవరి 25: బెల్లంపల్లి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సీవోఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, జేవీపీ రాజేశ్వర్, హుమానిటీస్ విభాగం అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రాజు, ముడిమడుగుల మల్లిఖార్జున్, ఆకినెపల్లి రాజేశ్, పిన్నింటి కిరణ్, సింగారావ్ స్రవంతి, గణపతి, రాజేశ్, పొన్నం శ్రీనివాస్, చంద్రశేఖర్, ప్రమోద్‌కుమార్, వామన్, రాకేశ్, బండ స్వాతి, యాస్మాని హారిక, సబియాభాను, కామెర ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, జనవరి 25 : మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో ఎంఏ అలీం, ఎంఆర్ఐ సులోచన, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్, జనవరి25: మండలంలోని ప్రభుత్వ జునియర్ కళాశాలల్లో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, కళాశాల సిబ్బంది ఉన్నారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

కోటపల్లి : పారుపల్లి పాఠశాలలో తోరణాలు కడుతున్న విద్యార్థులు

బెల్లంపల్లి, /తాండూర్/కోటపల్లి, జనవరి 25: గణతంత్ర దినోత్సవానికి గురువారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు జెండాలు కట్టే పనిలో నిమగ్నమయ్యారు. పార్టీ కార్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లలో ఏర్పాట్లు చేస్తున్నారు. జెండాలకు రంగులు వేయడం, తోరణాలు కట్టడం ఇతర పనులు చేపడుతున్నారు. రిపబ్లిక్ డే సామగ్రి దుకాణాల్లో కొనుగోలుదారులతో సందడిగా మారింది.

బెల్లంపల్లి : వేడుకలకు సామగ్రిని కొనుగోలు చేస్తున్న ప్రజలు

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

- డీటీవో ఎల్ కిష్టయ్య
- లారీ ఓనర్లు, డ్రైవర్లకు అవగాహన

మాట్లాడుతున్న డీటీవో కిష్టయ్య

మంచిర్యాల ఏసీసీ, జనవరి 25 : లారీ ఓనర్లు, డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని మంచిర్యాల జిల్లా రవాణా శాఖ అధికారి లెక్కల కిష్టయ్య అన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఎంవీఐ గుర్రం వివేకానందరెడ్డితో కలిసి మంచిర్యాల, కోల్ బెల్ట్ లారీ అసోసియేషన్ ఓనర్లు, డ్రైవర్లకు భద్రత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఓనర్లు, డ్రైవర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

మంచిర్యాలటౌన్, జనవరి 25: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పనిచేస్తున్న ఆర్పీ (రీసోర్స్ పర్సన్స్)ల పెండింగ్ వేతనాలతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. పెండింగ్ వేతనాలు పెంచాలని, ప్రతి నెలా రూ.20 వేలు వేతనం ఇవ్వాలని, డ్రెస్‌కోడ్ అమలుచేసి, రూ.10 లక్షల ఆరోగ్య బీమా, రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పీల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు పీ మంగ, ఎన్ సునీత, టీ స్వప్న, సరిత, అనూష , మాధవి, రాజ్యలక్ష్మి, పుష్పలీల, సకీర బేగం, ఉమ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

28న టీఎన్జీవో ఎన్నికలు

చెన్నూర్, జనవరి 25: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్జీవో) చెన్నూర్ యూనిట్ ఎన్నికలు ఈ నెల 28న చెన్నూర్ పట్టణంలోని అటవీశాఖ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్నట్టు టీఎన్జీవో ఎన్నికల అధికారి పొన్నమల్లయ్య తెలిపారు. చెన్నూర్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ నోటిఫికేషన్‌తో పాటు ప్రైమరీ సభ్యత్వ జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. అభ్యంతరాలుంటే ఈ నెల 27 మధ్యాహ్నం 2 గంటల వరకు తెలుపాలన్నారు. అభ్యంతరాలు ఉంటే స్వీకరించి అదే రోజు సాయంత్రం 3 గంటలకు ఫైనల్ ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు మామిడి రాజన్న, కుమ్రం అభిషేక్, సత్యనారాయణ, కరీం పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

శ్రీరాంపూర్, జనవరి 25 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 5 గ్రూప్ ఏజెంట్, మేనేజర్లపై ఆ గనికి చెందిన కార్మికుడు ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆర్కే 5గని మేనేజర్, ఏజెంట్లు తన పట్ల దరుసుగా ప్రవర్తించడమే కాకుండా కులం పేరుతో దూషించారని, తనకు సంబంధం లేని విధులకు పురమాయిస్తు వేధింపులకు గురి చేస్తున్నారని జనరల్ మజ్దూర్ కార్మికుడు చెందిన దేవి శ్రీనాథ్ ఆరోపిస్తూ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు శ్రీనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవీందర్

లక్షెట్టిపేట, జనవరి 25 : తెలంగాణ రాష్ట్ర గురుకులాల పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా గరిసె రవీందర్‌ను నియమించారు. గురువారం పట్టణ కేంద్రానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ తనను నియమిస్తున్నట్లు ప్రకటించడంతో పాటు నియామక పత్రాన్ని అందజేశారు. రవీందర్‌ను పలువురు పేరెంట్స్ అభినందనలు తెలిపారు.

జైభీమ్ సైనిక్ దళ్ యువజన విభాగం మండల అధ్యక్షుడిగా..

జైభీమ్ సైనిక్ దళ్ యువజన విభాగం మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గరిసె రవీందర్‌ను నియమించారు. ఐబీలో గురువారం జై భీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాయకుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేంసాగర్ రవీందర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భైరం లింగయ్య, భైరం రవి, గుత్తికొండ శ్రీధర్, కాంతయ్య, నారాయణ, పురుషోత్తం, నర్సయ్య, శాంతికుమార్ తదితరులున్నారు.

నేడు రక్తదాన శిబిరం

బెల్లంపల్లి, జనవరి 25 : మార్వాడీ యువమంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు హన్మాన్ మందిర్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు యువమంచ్ ప్రతినిధులు ఓం ప్రకాశ్ తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్యక్రమంలో పట్టణంలోని యువతీ యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వర్తక, వ్యాపార వర్గాల వారు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలని కోరారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదు

వేమనపల్లి, జనవరి 25 : మండలంలో గురువారం టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీఎన్జీవో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గోవింద్‌నాయక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

బావిలో దూకి యువకుడి ఆత్మహత్య

లక్షెట్టిపేట, జనవరి 25: మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఈ నెల 16 తేదీన తప్పిపోయిన యువకుడు మహేశ్(23) బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ లక్ష్మణ్ గురువారం తెలిపాడు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మహేశ్ కరీంనగర్‌లో పని చేస్తున్నాడు. సంక్రాంతికి ఇంటికి వచ్చాడు. సెల్ ఫోన్ అతిగా వాడద్దు అని తల్లి చెప్పినందుకు మనస్తాపంతో అందరూ నిద్రిస్తున్న సమయంలో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి గురువక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెన్నూర్ మున్సిపాలిటీ సమావేశం

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అర్చనాగిల్డా

చెన్నూర్, జనవరి 25: చెన్నూర్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో 34 అజెండా అంశాలు, ఐదు అదనపు అజెండా అంశాలు, నీటి సరఫరా పైపులైన్ లీకేజీలు, మోటారు వైండింగ్, పారిశుధ్య వాహనాల మరమ్మత్తులు, ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకు అయిన ఖర్చు, ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించాల్సిన బిల్లులకు సబంధించి ఈ సమావేశంలో చర్చించి కౌన్సిల్ సభ్యులు ఆమోదించినట్లు చైర్‌పర్సన్ అర్చనాగిల్డా తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నవాజొద్దీన్, మున్సిపాలిటీ కమిషనర్ గంగాధర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో సాహిత్‌కు బంగారు పతకం

కాసిపేట : గోల్డ్ మెడల్ అందుకున్న రెడ్డపాక సాహిత్

కాసిపేట, జనవరి 25 : కాసిపేట మండల కేంద్రానికి చెందిన రెడ్డపాక సాహిత్ బంగారం పతకం సాధించాడు. ఈ నెల 21, 22 తేదీల్లో పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్‌లో నిర్వహించిన ఆసియా సవాటే చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి కిక్ బాక్సింగ్ అసాట్ విభాగంలో పాల్గొని ప్రతిభ కనభరచి బంగారు పతకాన్ని సాధించినట్లు కోచ్ రంగు శ్రీనివాస్ తెలిపారు. బంగారు పతకాన్ని సాధించిన సాహిత్‌ను పలువురు అభినందించారు.

కాంట్రాక్టర్ బస్తీని దత్తత తీసుకోవాలి

బెల్లంపల్లి, జనవరి 25: మున్సిపాలిటీ పరిధిలోని కాంట్రాక్టర్ బస్తీని దత్తత తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోక బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు రిజర్వేషన్ కూడా మార్చాలని కోరారు. ఇళ్ల ముందు తాత్కాలిక షెడ్లు నిర్మించడంతో అంబులెన్స్‌లు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొన్నదని తెలిపారు.

బడి బయట పిల్లల సర్వే

దండేపల్లి, జనవరి 25 : దండేపల్లి మండలంలోని తాళ్లపేటలో ఓఎస్సీ 2024-25 సర్వేలో భాగంగా గురువారం బడి బయట పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా 6-14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించారు. గుర్తించిన పిల్లలను జడ్పీ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇన్‌చార్జి హెచ్ఎం కొండయ్య, సీఆర్పీ రాజ్ మహ్మద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు ఉచిత రక్త పరీక్షల శిబిరం

చెన్నూర్, జనవరి 25: ఆరోగ్య సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో చెన్నూర్‌లోని బేతాల గుడి (బేతాలవాడ) వద్ద శుక్రవారం ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో దాదాపు 30 నుంచి 40 రకాల రక్త పరీక్షలను ఉచితంగా చేయనున్నారు. పట్టణంలోని 4, 5, 11, 12 వార్డుల ప్రజలు తమ ఆధార్ కార్డు లేదా లేబర్ కార్డు తీసుకొని ఉదయం 8 గంటలకు వచ్చి ఉచితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

'ఝూన్సీపై దాడి హేయనీయం'

తాండూర్, జనవరి 25 : వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించవద్దని జీవో నంబర్ 55ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బుధవారం వ్యవసాయ యూనివర్సిటీ వద్ద నిరసన తెలుపిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝూన్సీ, విద్యార్థులపై పోలీసులు జుట్టు పట్టుకొని బైక్ పైన లాగుతూ వెళ్లడం ప్రభుత్వ దుర్మార్గపు పాలనకు నిదర్శనమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. తాండూరు మండలంలో ఆయన మాట్లాడారు. దాడికి పాల్పడిన పోలీసులు విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పాహుండి కుపర్ లింగు స్వామి దీక్షల స్వీకరణ

ఆలయంలో దీక్షలు స్వీకరిస్తున్న ఆదివాసీలు

కాసిపేట, జనవరి 25 : కాసిపేట మండలంలోని కుర్రేఘడ్ గ్రామంలో ఆదివాసీ గిరిజనుల అరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ పాహుండి కూపర్ లింగు స్వామి మాలాధారణ స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా పలువురు ఆదివాసీ గిరిజనులు కుర్సింగ భూదేశావ్ స్వామి చేతుల మీదుగా పాహుండి కూపర్ లింగు స్వామి కంకణం స్వీకరించి మాలాధారణ దీక్షలను స్వీకరించారు.

28న శ్రీకేతేశ్వరకంకాలమ్మ జాతర

జాతర పోస్టర్లను విడుదల చేస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్

జన్నారం, జనవరి 25 : మండల కేంద్రంలోని పొనకల్ శివారులోని వీర్ల గుట్టపైన గల శ్రీకేతేశ్వరకంకాలమ్మ, శివాలయం దశమ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 28న నిర్వహించే జాతర పోస్టర్లను తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాల్‌తో పాటుగా మహేంద్ర సంఘం సభ్యులతో కలిసి పోస్టర్ల విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం నాయకులు సిలివేరి నర్సయ్య, కోడిజుట్టు రాజన్న, పిల్లి మల్లయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

దండేపల్లి, జనవరి 25 : దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేసిన జిల్లపెల్లి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక ఉపాధ్యాయ బృందం రూ.30వేలు, నర్సయ్య 1990-91 పదవతరగతి మిత్ర బృందం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కూతురు జిల్లపెల్లి వైష్ణవి పేరున బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్‌ను కుటుంబ సభ్యులకు అందజేసి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బీసగోని శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీల్వాయి గ్రామంలో..

వేమనపల్లి, జనవరి 25 : మండలంలోని నీల్వాయి గ్రామానికి చెందిన వేముల ఎర్రపోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని గురువారం మాజీ జడ్పీట